# కళాకారుని కల

– పోట్లూరి సుబ్రహ్మణ్యం




సాంబమూర్తి ఆ సాయంత్రం నాలుగు గంటల సమయంలో స్నానం చేసి పెట్టెలోంచి శుభ్రంగా ఉతికి ఇస్త్రీ చేసిన పంచె కట్టుకున్నాడు. దానిమీదికి తెల్ల ఖద్దరు చొక్కా వేసుకున్నాడు. చక్కగా మడిచిన తుండుభుజాన వేసుకొని అద్దంముందు నిలబడి తల దువ్వుకున్నాడు.

తరువాత చెప్పులు తొడుక్కుని బయటికి వచ్చి వసారాలో వంట చేస్తున్న తల్లితో 'వెళ్లొస్తా' నని చెప్పి అక్కడకు మైలు దూరంలో నున్న రోడ్డువైపు నడవసాగాడు సాంబమూర్తి.

సాంబమూర్తి డ్రామా నటుడు. ఆ చుట్టు ప్రక్కల ప్రాంతాలలో అతడు హరిశ్చంద్రుడి వేషానికి పెట్టింది పేరు. అతని ఆకారానికి తగ్గ వేషం అది. ఆ వేషానికి తగ్గట్టు అతని గొంతు కూడా ఎంతో మధురంగా ఉంటుంది. టౌన్‌లో ఉండే నాటక సమాజంలో ఇతడు సభ్యుడు. ఆ సమాజానికి నాటకం వెయ్యాల్సిందిగా ఎవరి దగ్గర నుంచయినా కబురు వస్తే వెంటనే సాంబమూర్తి కోసం మనిషిని పంపిస్తాడు మేనేజరు. ఇది చాలాకాలంగా వాళ్ళకు ఆనవాయితీ.

అసలు సాంబమూర్తి నటుడు కావడమే చాలా విచిత్రం. చిన్నతనం నుంచీ అతను చదువు సంధ్యలు లేకుండా పశువులు మేపేవాడు. అలా పశువుల్ని తోలుకొని వెళ్ళేటప్పుడు, వచ్చేటప్పుడు ఏదో ఒక గేదె మీద ఎక్కి తను విన్న పద్యాలను నోటికొచ్చిన రాగాలు తీసి పాడేవాడు.

ఒకరోజు వాళ్ళూరిలో డ్రమా వేసారు. ఆరాత్రి సాంబమూర్తి డ్రామా నటులకు టీలు, కాఫీలు, అందిస్తూ రాత్రంతా వాళ్ళకు సేవలు చేసాడు. వాళ్ళతో వచ్చి తమ వాళ్ళకు సేవలు చేసుకుంటానని చెప్పాడు. అంతేగాక తనుకొచ్చిన కొన్ని పద్యాలు పాడి వినిపించాడు. ఎలాగయితేనేం మొండిపట్టు పట్టి ఆ తెల్లవారుజామున వాళ్ళతో వెళ్ళిపోయాడు. అప్పుడు సాంబమూర్తి వయస్సు పదేళ్లు.

ఆ పోవడం పోవడం పదకొండేళ్ళ తర్వాత స్వగ్రామానికి తిరిగి వచ్చాడు. అదీ సత్యహరిశ్చంద్ర నాటకంలో హరిశ్చంద్రుడిగా. అంతకాలం తరువాత కొడుకుని చూసుకున్న ముసలి తల్లిదండ్రులు ఎంతో ఆనందించారు. ఆరోజు తమ గ్రామంలో వెయబోయే నాటకంలో హరిశ్చంద్రుడి పాత్ర ధారి తమ ఊరివాడేనని తెలిసి గ్రామస్తులు ఆశ్చర్యపోయారు.

' ఏంది? బర్రెలు మేపుకొనే సాంబడు హరిశ్చంద్రుడా! ' అని.

కాని ఆ రాత్రి నాటకంలో సాంబమూర్తి గాత్ర మాధుర్యానికి ముగ్ధులైపోయారు. అతను ఒక్కో పద్యం పాడి రాగం తీస్తుంటే, ' ఒన్స్‌మోర్ ' లతో ఆ ప్రదేశమంతా మారుమ్రోగిపోయింది.

మరుసటి రోజు కొడుకుని వెళ్ళి పోనీకుండా కాళ్ళా వేళ్ళా పడ్డారు. ముసలి తల్లిదండ్రులు. ఊళ్ళోవాళ్ళు కూడా అతన్ని చీవాట్లేసారు. ఆ పరిస్థితులలో ట్రూప్ మేనేజర్ కూడా సాంబమూర్తిని ఇంటి దగ్గరే ఉండి పొమ్మన్నాడు. డ్రామాలు వేయాల్సి వచ్చినప్పుడు తనే మనిషిని పంపిస్తానన్నాడు. దాంతో సాంబమూర్తి తన పల్లెలోనే ఉండిపోయాడు.

ప్రక్క పల్లెల్లో ఏదయినా నాటకం వేయాల్సి వస్తే వాళ్ళు సాంబమూర్తికి చెబుతారు. సాంబమూర్తి అన్నీ మాట్లాడుకుని పట్నం వెళ్లి ఏదయినా నాటక సమాజానికి చెందిన మెనేజర్‌కి చెబుతాడు. మేనేజరూ అంతే. వాళ్లకేదయినా ప్రోగ్రాం తగిలితే సాంబమూర్తి దగ్గరకు మనిషిని పంపుతాడు. సాంబమూర్తి ఆ ప్రోగ్రాంకి హాజరవుతూ ఉంటాడు. సాంబమూర్తి తండ్రి రెండేళ్ళ క్రితం చనిపోయాడు. దాంతో సాంబమూర్తికి బాధ్యతలు పెరిగాయి. డ్రామాలు ఉన్నప్పుడు వేషాలు వేస్తూ డ్రామాలు లేనపుడు సేద్యం చేసుకుంటూ కాలం గడుపుతున్నాడు.

ఇదీ సాంబమూర్తి గత చరిత్ర.

సాంబమూర్తి రోడ్లోకొచ్చి నిలబడ్డ పది నిమిషాలకే బస్ వచ్చింది. అందులో ఎక్కాడు. దాంట్లోనే ప్రయాణిస్తున్న నాటకాల కంపెనీ మేనేజరు, మిగతా నటీనటులు అతన్ని పలుకరించారు.

ఓ అరగంట తరువాత వాళ్లు దిగవలసిన చోటు వచ్చింది. బస్ ఆగిన తరువాత ఎవరి సూట్‌కేసులు వాళ్లు పట్టుకుని బస్ దిగారు. బస్ వెళ్ళిపోయింది.

అక్కడ ఓ రెండెడ్ల బండి ఆగి ఉంది. దాని ప్రక్కనే లావుగా, మొద్దుగా ఉన్న వ్యక్తి ఒకడు నిలబడి ఉన్నాడు.

అతను అందర్నీ తేరపారజూచి, 'దండాలు సామే. తమరి కోసం బండి పంపిన్రూ ' అంటూ అందరికీ దణ్ణాలు పెట్టసాగాడు.

దాంతో మేనేజరు " మీరెక్కండమ్మా " అంటూ ఆడవాళ్ళను ఉద్దేశించి అని, "అయ్యా! హార్మోనిస్టూ, తబలిస్టూ మీమీ వస్తువులతో మీరు ఎక్కండయ్యా... అన్నాడు.

ఆడవాళ్ళు జాగ్రత్తగా బండి ఎక్కి, మెత్తగా గడ్డి పరచి దానిమీద వేసి ఉన్న చాపమీద కూర్చున్నారు. బండతని సాయంతో తను హార్మోనియంను, తబలాను బండిలో చేర్చి తరువత తామూ ఎక్కారు హార్మోనిస్టూ, తబలిస్టూ.

ముందు బండి పోతూంటే వెనుకనే మాట్లాడుకుంటూ నడుస్తున్నారు మిగతా వాళ్ళంతా. కనుచీకటి పడే సమయానికి ఊళ్ళోకి వచ్చేసారు. స్టేజికి ఏర్పాటు చేసిన మైకులోంచి గ్రామ్‌ఫోన్ రికార్డులు చెవులు చిల్లులు పడుతున్నాయి. పిల్లలు డ్రామా యాక్టర్లు వస్తున్నారని తెలిసి బండిచుట్టూ మూగారు. బండివారు బండిని సరాసరి గ్రామపెద్ద ఇంటిముందు నిలబెట్టాడు. వీరికోసమే ఎదురుచూస్తున్న గ్రామపెద్ద అందర్నీ ఆహ్వానించి మేడమీద విశాలమయిన గదిలో వీళ్ళకు బస ఏర్పాటు చేసాడు.

ఆ రాత్రి పెందళాడే భోజనం చేసి తొమ్మిదిగంటలకల్లా స్టేజి చేరుకున్నారు. స్టేజి వెనుక తడికలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్థలంలో కూర్చొని ముఖానికి రంగులు వేసుకోవడం మొదలు పెట్టారు.

★ ★ ★


సరిగ్గా గంట తరువాత డ్రామా మొదల యింది. హరిశ్చంద్రుడి వేషంలో సాంబమూర్తి ప్రేక్షకుల్ని పరవశింప జేస్తున్నాడు. ఆడియన్స్



## వింత ఫోటో

ఫిలడెల్ఫియాలోని 'ఇండిపెండన్స్ హాల్' అందులో తీసిన ఈ ఫోటోలో మొత్తం 100 మంది వున్నారు. అతి వృద్ధుడయిన వారి వయసు 99. అతి చిన్న పిల్ల వయసు ఏడాదిలోపు. వీళ్ళ ప్రాముఖ్యత అమెరికాకి స్వతంత్ర్యం వచ్చిన జూలై 4న పుట్టిన వారే అంతా. 1900 నుంచి 1999దాకా వివిధ సంవత్సరాల్లో పుట్టినవారు. అమెరికాలోని 50 రాష్ట్రాల్లో ఏదో ఒక రాష్ట్రానికి చెందిన వారు ఖచ్చితంగా వున్నారు. ఈ రకం సరదాలు అధికంగాగల అమెరికాలో ఇలాంటి ఫోటో తీయగలడం ఆశ్చర్యం లేదు. వారిని అన్ని ప్రాంతాల నుంచి రప్పించి తిండి, బస ఇచ్చి ఈ ఫోటో తీయడానికి అయిన ఖర్చుని చందాలుగా పోగుచేసారు.

- డి. పద్మజ



## రచయితగా బిజీగా వున్న చిన్నికృష్ణ

రికార్డ్ కలక్షన్స్‌ను అధిగమిస్తూ దూసికెడుతున్న 'నరసింహనాయుడు' రచయిత చిన్నికృష్ణ నేడు బిజీబిజీ. తెలుగు, తమిళ నిర్మాతలు ఆయన కథలకోసం క్యూ కట్టి ఎంతైన ఇవ్వడానికి సిద్ధంగా వున్నారు. హీరో సురేష్‌కు బెస్ట్ ఫ్రెండ్ కృష్ణ. సురేష్ ఇచ్చిన ప్రోత్సాహంతోనే తాను ఈరోజున రచయితగా నిలబడ్డానికి కారణమని తన కృతజ్ఞతను చాటుకుంటున్నాడు. చేసిన సహాయాన్ని మరచిపోతున్న ఈ రోజుల్లో స్నేహితుడుని గురించి గొప్పగా చెపుకోవటం చిన్నికృష్ణ సహృదయతకు తార్కాణం. మరిన్ని మంచి సినిమాలు చిన్ని ద్వారా రావాలని కోరుకుందాం.

-ఎస్.ఆర్.ఆర్

పోటీలమీద 'వన్స్‌మోర్' లు కొడుతున్నారు. వారి ఉత్సాహానికి అనుగుణంగా సాంబమూర్తి కూడా ఏ మాత్రం బాధ పడకుండా పాడిందే పాడుతున్నాడు.

ఇక ఆఖరు సీను కాటి సీను. హరిశ్చంద్ర నాటకానికి గుండెలాంటిది ఇది. హరిశ్చంద్రుడి పాత్రకు పాత్ర ధరించిన నటుడికి, కీర్తి తెచ్చి పెట్టేది ఇదే. ఈ ఘనత పద్యాలు వ్రాసిన మహ కవులకు చెందుతుంది.

రాజదుస్తులు పోగొట్టుకొని నల్లని వస్త్రాలతో, ఒక చేతితో భుజాన ఉన్న కుండను పట్టుకొని, ఇంకో చేతిలో కర్రతో రంగస్థలం మీదకి ప్రవేశించాడు సాంబమూర్తి. ఆడియన్స్ కేకలతో ఆ ప్రదేశమంతా మారుమ్రోగి పోయింది.

స్మశాన వాటికకోసం ప్రత్యేకంగా కట్టినతెర చాలా భయంకరంగా ఉంది. ఆ ప్రదేశమంతా గోరీలతో, తగులబడుతున్న శవాలతో అక్కడక్కడా ఊడలు వ్రేలాడుతూ చిక్కగా కొమ్మలతో అల్లుకొని ఉన్న భయంకరమైన మర్రిచెట్లతో, దారిలో క్రిందపడిన మానవ కంకాళాలతో నిండి ఉంది. స్టేజికి ఎదురుగా క్రింద కుర్చీలో కూర్చొని ఉన్న ఎలక్ట్రీషియన్ స్టేజిమీదికి ఎర్రలైటు ఫోకస్ చేసాడు. దాంతో ఆ ప్రదేశం ప్రేక్షకులకు గుండెలు జలదరింపజేస్తూ ఉంది.

హరిశ్చంద్రుడు స్మశాన వాటికను ఒకసారి కలయజూసి తరువాత ప్రేక్షకుల వైపు తిరిగి,

" స్వామియగు వీరబాహుడు నన్ను ' హరిశ్చంద్రుడా! కాదు కాదు వీరదాసుడా! నేటి రాత్రియంతయూ వల్ల కాటియందు కావలి యుండి యుదయమున నింటికి వచ్చినప్పుడీ కుండనిండా కొత్తకల్లు నింపుకొని రమ్ము' అని యీ సురాభాండమును నా కిప్పించినాడు. ఆహా! సురాభాండమా నీవు పూజ్యురాలవు...'

" ఆహా! ఈ స్మశానంబు నందెచ్చట జూచినను..."

" కాబోలు బ్రహ్మరక్కసి సమూహంబిది ఘోషించుచుండె... "

మధ్యమావతి రాగంలో ఒళ్లు గగుర్పొడిచేటట్లు పాడారు కాటికాపరి వేషంలో ఉన్న సాంబమూర్తి. జనం చిత్తయిపోయారు. 'వన్స్‌మోర్' లతో ఆ ప్రదేశమంతా మారు మ్రోగిపోయింది. అదే పద్యం మళ్ళీ మళ్ళీ పాడాడు సాంబమూర్తి.

" ఎవరచ్చట నా కెదురుగా నిలుచున్నారు ? పిలిచి చూసెదను. ఓహో ఎవరు వారు? "

రెండడుగులు నడిచి, " ఓహో ఎంత పొరబడితిని? సగము కాలుచు బరువులేక నట్టనిలువునం బైకి లేచిన ఈ శవమును ప్రాణిగా భావించితిని. ఆయ్యో, ఈ కళేబరపు స్థితి ఎంత జాలి గొలిపెడిది.

" మాయామేయ జగంబె నిత్యమని సంభావించి మోహంబునన్..."

శ్యామరాగంలో విషాదం ఉట్టిపడేట్లు పాడిన ఆ పద్యానికి జనం లోంచి ఆనందంతో కేకలు మిన్ను ముట్టాయి. మళ్ళీ అదే పద్యం పాడి వాళ్లకు వినిపించక తప్పలేదు సాంబమూర్తికి.

ఇక వరస పెట్టాడు పద్యాలు సాంబమూర్తి.

" ఎన్నో యేండ్లు గతించి పోయినవి గానీ, యీ శ్మశానస్థలిన్..."

హిందుస్తాన్ తోడిరాగంలో ఆ పద్యం పాడి, మరలా వెంటనే హిందోళ రాగంలో ఇంకో పద్యం ఎత్తుకొన్నాడు.

" ఆకాశంబున కారుమబ్బుగము లాహారించె, దయ్యాలతో ఘూకంబుల్ చరలాడసాగినవి... "

సాంబమూర్తి ప్రేక్షకుల కేకలు తట్టుకోలేక రెండుసార్లు పాడవలసి వచ్చింది.

" ఇచ్చోటనే సత్కవీంద్రుని కమ్మని కలము నిప్పులలోన కరగిపోయె... "

హిందుస్తాన్ తోడిరాగంలో అదరగొట్టేసాడు సాంబమూర్తి. ప్రేక్షకులు తన్మయులై తమను తామే మరచిపోయారు.

" ఇట నస్పృశ్యత సంచరించుటకు తావేలేదు..."

బంగ్లాతోడి రాగంలో పాడి సమాజంలోని అస్పృశ్యతలు స్మశానంలో ఉండవని తెలియజేసాడు సాంబమూర్తి.

★ ★ ★

నాటకం అయిపోయింది. ఊరు ఊరంతా సాంబమూర్తికి బ్రహ్మరథం పట్టారు. ఇది అతిశయోక్తి కాదు. సాంబమూర్తికి చదువు లేకపోయినా కంఠమాధుర్యం ఉంది. కొత్తరాగాలు పాడలేకపోయినా గురువు దగ్గర నేర్చుకొన్న పద్యాలు మాత్రం అద్భుతంగా పాడగలడు. డ్రామాల్లో చేరిన తరువాతనే అంతో ఇంతో అక్షరజ్ఞానం సంపాదించుకున్నాడు.

మరుసటి రోజు అందరూ తిరుగు ప్రయాణం కట్టారు.

గ్రామస్తులు సాంబమూర్తిని ఆరోజు ఉండమని బ్రతిమాలారు. అతనికి ఇష్టంలేకపోయినా నాటక సమాజం మేనేజరు కూడా ఉండిపొమ్మనడంతో ఉండక తప్పలేదు. వృషభాద్రి అనే ఆసామి ఆ రోజు మధ్యాహ్నం తనింట్లో సాంబమూర్తికి భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పాడు.

రచ్చబండ దగ్గర వేపచెట్టు క్రింద కూర్చొని మధ్యాహ్నం వరకు గ్రామస్తులకు వారు కోరిన పద్యాలు పాడి వినిపించాడు. మధ్యాహ్నం కావస్తుండగా వృషభాద్రి స్వయంగా సాంబమూర్తిని తనింటికి భోజనానికి తీసుకువెళ్ళాడు.

వృషభాద్రి, వృషభాద్రి కుటుంబం చేసిన మర్యాదలకు సాంబమూర్తి చిత్తయిపోయినాడు. వృషభాద్రి కుమార్తె శకుంతల అయితే మరీను. సాంబమూర్తికి దగ్గరుండి తనే స్వయంగా అడిగి అడిగి మరీ వడ్డించింది.

వృషభాద్రి, తన కుటుంబానికి సంగీతమంటే పిచ్చిఅభిమానమని, తన భార్య, కుమార్తె సంగీతమంటే చెవికోసుకుంటారని, రాత్రి అతని పద్యాలు విన్నప్పటినుంచీ తీసుకురమ్మని ఒకటే పోరని, పిలవగానే వచ్చినందుకు సంతోషమని సాంబమూర్తికి తన కృతజ్ఞతలు తెలియజేసుకున్నాడు.

సాంబమూర్తికి ఒక ప్రత్యేకమైన గదిలో మంచం, పరుపు వేసి పడక ఏర్పాటు చేసారు. సాంబమూర్తి సాయంత్రం నాలుగు గంటలవరకూ ఒళ్ళెరుగని నిద్ర పోయాడు. సాయంత్రం అతను

లేవగానే సబ్బు, టవలుతో నీళ్ళు పెట్టారు. తరువాత టీ ఇచ్చారు. తరువాత వాళ్ల అభ్యర్థన మీద కాటి సీను లోని పద్యాలు కొన్ని పాడి వినిపించాడు సాంబమూర్తి.

వాళ్ల రాత్రికి కూడా ఉండిపొమ్మని బలవంతం చేసినా ఉండలేదు. వాళ్లకు కృతజ్ఞతలు తెలియజేసి ఇంటికి బయలుదేరాడు.

ఆరోజు నుంచి సాంబమూర్తికి సరిగా నిద్ర పట్టేది కాదు. కన్ను మూసినా, తెరిచినా అతనికి వృషభాద్రి కుమార్తె శకుంతలే కనబడసాగింది. పెళ్లికాని తనకు ఆమె భార్యయితే ఎంత బాగుణ్ను అనుకున్నాడు. ఆమె అందం, అణుకువ అతనికి బాగా నచ్చాయి. అందరూ తన మీద ఎంతో అభిమానం చూపిస్తున్నారు. వృషభాద్రి బార్య అయితే మరీను. అటువంటప్పుడు సంగీతాన్ని అభిమానించే ఆ కుటుంబం తనని అల్లుడిగా చేసుకోవడం తమ అదృష్టంగా భావిస్తారు. కనుక శకుంతలను ఇస్తారేమో కనుక్కుంటే ఎంత బాగుణ్ను అనుకున్నాడు.

దరిమిలా సాంబమూర్తి ఎక్కడ డ్రామాలు వేసినా, వేసిన ప్రక్కరోజే వృషభాద్రి ఇంటికి వెళ్లి అక్కడ తనకు జరిగిన సన్మానం, తనకు కలిగిన ఆనందం వివరించి చెప్పేవాడు. ముఖ్యంగా అతను గమనించిందేమిటంటే తను సన్మానాల గురించి, ప్రజలు తనను మెచ్చుకున్న వైనం గురించి చెబుతున్నప్పుడు శకుంతల మరీ చెవులు పెట్టుకొని వినేది. దాంతో అతనికి పూర్తిగా అర్థమైపోయింది శకుంతల తనను ప్రేమిస్తోందని. దాంతో తన తల్లిని అక్కడకు రాయబారం పంపించాడు.

ఎదురు చూస్తున్న సాంబమూర్తికి ఆ సాయంత్రం ముఖం వేళ్లాడేసుకొని వచ్చిన తల్లిని చూడగానే విషయం చాలా అర్థమయింది. అయినా అడిగాడు.

“ ఆ ఆశ వదులుకో నాయనా ” అంది ఆమె అలసటగా మంచం వాల్చుకొని కూర్చుంటూ. ”

“ ఏం జరిగింది? జరిగింది జరిగినట్లు చెప్పమ్మా ” అన్నాడు సాంబమూర్తి ఆత్రుతగా.

కొడుకు ఆతృతకు బాధపడి పోయిందామె.

“ చెప్పమ్మా. వాళ్లేమన్నా వినడానికి సిద్దంగా ఉన్నాను. ” అన్నాడు సాంబమూర్తి స్థిరంగా.

ఆమె తలెత్తి “ ఏం చెప్పేది సాంబయ్యా, ఈ మాట వినగానే వాళ్ళంతా ఆశ్చర్యపోయారు.

నేనింకా ఆనందంతో ఆశ్చర్యపోయాననుకున్నా, కాని ఆ అమ్మాయి తండ్రి అన్నాడు గదా, ‘ ఆయనో సంగీత కళాకారుడని ఇంతకాలం రానిచ్చాం. అతని



**ఆకాంక్ష**

టాలెంట్‌తోబాటు వినయవిధేతలు కూడా వున్న ఆలీ మళ్ళీ ఎంత చిన్న వేషం అయినా వేయడానికి సిద్ధపడుతున్నాడు. కారణం అడిగితే! సినిమా పరిశ్రమ ఇవ్వుడిప్పుడే తిరిగి జవసత్వాల్ని పుంజుకుంటుంది. కాని సమిష్టి కృషితో చిన్న సినిమాని బ్రతికించుకోవాలి. చిన్న సినిమా బతికితే చిన్న నటీనటులు, చిన్న సాంకేతిక నిపుణులూ బతుకుతారు. ఇవుడు పరిశ్రమ పచ్చగా వుండాలన్నదే అందరి ఆకాంక్ష! అన్నాడు ఆలీ. -సాయిరాం

మనసులో ఇంత చెడ్డ ఆలోచన ఉందని నేనేమాత్రమూ ఊహించలేదు. నా కుమార్తెని ఎవడైనా పదెకరాల పొలముండి చదువు సంధ్యలు లేకపోయినా సేద్యము చేసుకొనే వాడికెవడికయినా ఇస్తాను గాని, ఏమిలేని సాంబమూర్తికిచ్చి పిల్ల బ్రతుకులో నిప్పులు పోయను. అన్నాడు. ప్రక్కనే ఉన్న ఆమె తల్లి అతన్ని సమర్థించింది. ఆ అమ్మాయి ఉద్దేశంలో కూడా నిన్ను చేసుకొనేందుకు ఏమీ ఇష్టపడినట్లుగా కనిపించలేదు.” అంది.

తరువాత ఇంటి పనుల్లో మునిగిపోయిందామె. చాలాసేపు ఆలోచిస్తూ ఉండిపోయాడు సాంబమూర్తి. ఏదో నిశ్చయానికి వచ్చిన సాంబమూర్తి మరుసటిరోజు మధ్యాహ్నానికి వృషభాద్రి వాళ్ళ ఊరు చేరుకున్నాడు. ఊరవతల బావి దగ్గర చెట్టుక్రింద నిలబడ్డాడు. అతనికి తెలుసు, ఆమె ప్రతిరోజూ అక్కడకు నీళ్లకు వస్తుందని.

అతని అదృష్టం బాగుందన్నట్లు శకుంతల ఒంటరిగానే బిందె చంకన బెట్టుకొని వయ్యారంగా నడుస్తూ వచ్చింది. చెట్టుక్రింద నిలబడి ఉన్న సాంబమూర్తిని చూసి తలవంచుకొని బావి దగ్గరకు వెళ్లి నీళ్లు చేదుకొంది. తిరిగి వస్తూండగా సాంబమూర్తి తనే ఆమెను చేరాడు.

“ శకుంతలా చూసి కూడా ఏం మాట్లాడకుండా పోతున్నావే ” అన్నాడు బాధగా.

“ ఏం మాట్లాడమంటారు. ” అంది శకుంతల నడవడం ఆపి.

“ అదే మన పెళ్లి విషయం. ”

“ నేనెప్పుడూ చెప్పలేదే నిన్ను పెళ్లి చేసుకుంటానని. ”

“ కానీ, నీవు నా పద్యాలన్నా, సంగీతమన్నా చెవికోసుకొని వినే దానివి. దానితో నీకు నేనంటే ఇష్టమని నన్ను తప్పక చేసుకుంటావని ఈరోజు వరకూ నేననుకుంటూ ఉన్నాను. కానీ, నిన్న మీ నాన్న ఏదో అన్నాడట. నువ్వు సరేనంటే నేను మీ నాన్నతో మన పెళ్లి విషయం మాట్లాడుతాను. ” అన్నాడు దీనంగా చూస్తూ.

శకుంతల కళ్లు తీక్షణంగా మారాయి.

“ సాంబమూర్తి గారు, సంగీతమంటే మా కుటుంబం యావత్తూ చెవికోసుకొనేది నిజమే. మీ పద్యాలు టేపు రికార్డులో మా ఇంటిల్లపాదీ రోజూ వింటూనే ఉన్నాం. అలాంటి పద్యాలు పాడే మీరంటే మా ఇంటిల్లపాదికీ అభిమానముంది. నా వరకు నాకు మీ పద్యం ఒక్కటయినా వినందేగాని ఆ రాత్రికి నిద్ర రాదు. అంతమాత్రం చేత మిమ్మల్ని పెళ్లి చేసుకోవడమా ! అసంభవం. మేము ప్రేమించేది కళల్ని. అంతేగాని, కళాకారుల దారిద్ర్యాన్ని కాదు. చిల్లిగవ్వ ఆస్తిలేని నిన్ను చేసుకొని ఎప్పుడో ఏడాదికో, శివరాత్రికో అన్నట్లు నెలకో డ్రామా ద్వారా వచ్చే వెయ్యి రూపాయలతో దారిద్ర్యం కొనుక్కోలేను. నాకు జీవితమేమిటో తెలుసు. నేను ధనవంతుడి నెవర్నయినా చేసుకుంటాను. కాని సంగీతాన్ని మాత్రం మరువను.

రచయితలు, విద్వాంసులు, నటులు, గాయకులు మొదలయిన కళాకారులకు వాళ్ల వాళ్ల స్థాయిని బట్టి ఎన్నో వేలమంది, లక్షలమంది స్త్రీ అభిమానులు ఉండవచ్చు. అంతమాత్రం చేత వాళ్ళంతా పెళ్లికి సిద్ధమైనట్లు ఎప్పటికీ కాదు. ఎవరూ చూస్తూ చూస్తూ ఇబ్బందుల్లో పడలేరు. ”

శకుంతల చకాచకా నడిచి వెళుతూంటే చూస్తూ నిలుచుండిపోయాడు సాంబమూర్తి. అతని దృష్టిలో సంఘంలో తన గొంతుకున్న విలువ వ్యక్తిగతంగా తనకు లేదని ఇప్పుడు తెలిసింది. దీనికంతటికీ కారణం బీదరికం.

కల్ల అయిన తన కల గురించి ఆలోచిస్తున్న ఆ కళాకారునికి దుఃఖం ఆగింది కాదు. ❋